# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ | సంపుటి : 2 | సంచిక : 152 | బుధవారం | 3 - 07 - 2024 | పేజీలు : 08 | వెల : 5


# అతిపెద్ద సమస్యగా సైబర్ క్రైం





- చదువుకున్న వారు సైతం మోసపోతున్నారు
- సైబర్ నేరాలు, గంజాయిపై యుద్ధం చేస్తున్నాం
- సినిమా థియేటర్లలో ఈ నేరాలపై ప్రచారం చేయాలి
- టీవీ చానళ్లు కూడా సామాజిక బాధ్యతను పంచుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్,జూలై2తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే.. నేరగాళ్లకు కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపడం తమ ప్రభుత్వం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు సంబంధించి 27 ఫోర్ వీలర్స్, 40 బైక్స్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు 14 ఫోర్ వీలర్స్, 30 బైక్‌లను ప్రభుత్వం అందజేసింది. ఈ కొత్త వాహనాలను సీఎం రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. చదువుకున్నవారు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని, సైబర్ నేరగాళ్ల ఫిర్యాదుకు 1930 టోల్ ఫ్రీనంబర్ ఏర్పాటు చేశామని, నేరగాళ్ల నుంచి సైబర్ క్రైమ్ పోలీసులు రూ.31 కోట్లు రాబట్టారని, కొత్త

2లో

## గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

- ఆగిపోయిన పల్లె ప్రగతి పనులు
- గ్రామపంచాయతీలకు నిధులు నిల్
- వైరల్ ఫీవర్ల్లు పంజా విసురుతున్న చలనం లేదు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. గత ఏడు నెలల నుంచి గ్రామ పంచాయతీలకు ఏడు పైసలు కూడా విడుదల చేయలేదని ఆయన మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం నిలిచిపోయింది. మలేరియా, డెంగ్యూ వంటి వైరల్ ఫీవర్స్‌తో ప్రజలు బాధపడుతున్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం గత సీఎం కేసీఆర్ పల్లె ప్రగతి తెచ్చి పల్లెలను అద్దాల్లా మార్చారు. పట్టణ ప్రగతి ద్వారా పట్టణాల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించారు. గ్రామాల్లో పరిశు




భ్రత, స్వచ్ఛత లక్ష్యంగా బీఆర్ఎస్ అనేక కార్యక్రమాలు చేపట్టింది. వర్షాకాలం ప్రారంభమంలో స్పెషల్ డ్రైవ్, మార్చి నెలలో మరో డ్రైవ్ చేసేవాళ్లం. దాంతో వైరల్ ఫీవర్స్‌ను అరికట్టగలిగాం.. అభివృద్ధి కూడా జరిగింది అని హరీశ్‌రావు తెలిపారు. ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం పడకేసింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోతోంది. ఏడు నెలల కాలంలో ఏడు పైసలు కూడా విడుదల చేయలేదు. ఆ రోజు కేసీఆర్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి కింద ప్రతి పల్లెకు జనాభా ప్రతిపాదన నిధులు ఇచ్చాం. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చాం. కాంగ్రెస్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి నెలలు గడుస్తుంది. ఎన్నికలు పెట్టే పరిస్థితి లేదు. ఈ నెల 4న జిల్లాల పరిషత్‌ల పదవీకాలం ముగియనుంది. దానికి ఎన్నికలు పెట్టే ఆలోచనలో లేదు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేసి పారిశుద్ధ నిర్వహణను మెరుగుపరచాలి అని హరీశ్‌రావు

2లో

## భర్త వేధింపులకు భార్య ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్ సిటీలో దారుణం చోటు చేసుకుంది. వివాహమై మూడు నెలలు కాక ముందే భర్త ప్రవీణ్ వేధింపులకు తెరదీశాడు. దీంతో వేధింపులు తట్టుకోలేక మూడు అంతస్తుల బిల్డింగ్‌పై నుంచి దూకి మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకుంది. వివాహం జరిగినప్పటి నుంచి తనను వేధింపులకు గురవుతున్నట్టుగా తల్లిదండ్రులకు బాధితురాలు చెప్పింది. వేధింపులు భరించలేక తల్లిదండ్రుల ఇంటికి సదరు మహిళ వెళ్లింది. కుటుంబ సభ్యులు నచ్చచెప్పి తిరిగి అత్తారింటికి పంపారు. తిరిగి భర్త ప్రవీణ్ దగ్గరకు వచ్చాక వేధింపులు తగ్గకపోగా మరింత తీవ్రతరమయ్యాయి. దీంతో వేధింపులు తట్టుకోలేక మూడో అంతస్తు పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. బిల్డింగ్ నుంచి దూకడంతో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి నార్సింగి పోలీసులు చేరుకున్నారు.

## ఇరు రాష్ట్రాల సీఎంల చర్చలు

### స్వాగతించిన కోదండరామ్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రాల సీఎంలు చర్చించడాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై చర్చించేందుకు ఈనెల 6న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అవనున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై ప్రొఫెసర్ కోదండరాం సానుకూలంగా స్పందించారు. పదేండ్ల సమస్యలపై ఇరు రాష్ట్రాల ప్రజలు ఇప్పటికీ ఏడుస్తున్నారని.. సమస్య ముగుస్తుందని



ఆశిస్తున్నానని అన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రెండు రాష్ట్రాల ప్రజల తరపున చర్చ చేయడం మంచి పరిణామమని ప్రొఫెసర్ వెల్లడించారు. చంద్రబాబు ఏపీ

2లో




## సినీ పరిశ్రమకు సీఎం రేవంత్ పెట్టిన కండిషన్స్ ఇవే

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ముఖ్య మంత్రి రేవంత్

2లో

## అక్రమ మైనింగ్ వ్యవహారం

### ఇడి ముందు హాజరయిన ఎమ్మెల్యే మహిపాల్



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మంగళవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. మైనింగ్ తవ్వకాల్లో అక్రమాలు పాల్పడ్డారంటూ ఎమ్మెల్యేపై ఈడీ కేసు నమోదు చేసింది. అలాగే మైపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇళ్లలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. రెండు రోజుల పాటు మహిపాల్ ఇంట్లోనూ అధికారులు తనిఖీలు చేశారు.

2లో

## ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ

### 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి

హైదరాబాద్,జూలై2తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఖాళీగా ఉన్న 3035 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపిన అన్ని పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ 3035 పోస్టుల్లో 2000 డ్రైవర్, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటెండెంట్(మెకానిక్), 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్), 25 డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 23 అసిస్టెంట్ ఇంజనీర్(సివిల్), 15 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్, 11 సెక్షన్ ఆఫీసర్(సివిల్), 7 మెడికల్ ఆఫీసర్(జనరల్), 7 మెడికల్ ఆఫీసర్(స్పెషాలిస్ట్) కొలువులు ఉన్నాయి. ఆర్టీసీలో వివిధ కేటగిరిల్లో 3035 పోస్టులకు ప్రభుత్వం

2లో

## ఆత్మహత్యపై మంత్రి తుమ్మల ఆగ్రహం

### తక్షణమే విచారణ చేయాలంటూ ఆదేశం



ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు : చింతకాని మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన రైతు బొజెడ్ల ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. రైతు ఆత్మహత్యపై తక్షణమే విచారణ జరిపి నివేదిక అందజేయాలని రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. పొద్దుటూరు గ్రామంలో ఇటీవల తన పొలం కొందరు వ్యక్తులు నాశనం చేశారంటూ బాధిత రైతు ప్రభాకర్ అధికారుల చుట్టూ తిరిగాడు. న్యాయం చేయాలంటూ నిందితులపై పోలీసులు, అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఎవరూ పట్టించుకోకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందిన రైతు తన బాధ మొత్తాన్ని సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన పొలాన్ని ఏ విధంగా నాశనం చేశారు, అలాగే అధికారుల చుట్టూ తిరిగినా న్యాయం చేయకపోవడం వంటి అంశాలను సెల్ఫీ వీడియోలో వివరించి అనంతరం ఆత్మహత్య చేసుకున్నాడు.రైతు ప్రభాకర్ ఆత్మహత్య విషయం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి వచ్చింది. రైతు సెల్ఫీ వీడియో చూసిన మంత్రి తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల.. రైతు ఆత్మహత్యపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## పడగొట్టిన ప్రజాస్వామ్యం ..తొడగొడుతోంది !

చాలాకాలం తరవాత అంటే...పదేళ్ల తరవాత పార్లమెంటులో ప్రజాస్వామ్యం కనిపిస్తోంది. గతంలో లాగా ప్రధాని మోడీ కాలర్ ఎగరేసే పరిస్థితి లేదు. పూర్తిస్థాయి మెజార్టీ లేకపోవడంతో.. చిన్నచూపు చూసిన నేతల ముందు మోకరిల్లక తప్పని పరిస్థితి ఏర్పడింది. అలాగే విపక్షం కూడా బలంగా ఉంది.దేశ ప్రజాస్వామ్యంలో ఇదో మార్పుగా చూడాలి. అందుకే పార్లమెంటులో చర్చలకు అవకాశం వస్తోంది. విపక్ష సభ్యులు స్వేచ్ఛగా తమ గళాన్ని వినిపిస్తున్నారు. స్పీకర్ ఓం బిర్లా కూడా విపక్ష సభ్యులకు గౌరవం ఇచ్చి వారిని చర్చలో పాల్గొనేలా చేస్తున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో భాగంగా విపక్షనేత రాహుల్, సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్ తదితరులు పార్లమెంటులో నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. అందులో తప్పులు తీసేస్తే..నిజాలు కూడా చాలా ఉన్నాయి. వారి విమర్శలను సూచనలుగా తీసుకుంటే ప్రజలకు మేలు కలుగుతుందని మోడీ గుర్తించాలి. పార్లమెంటులో ఈ పరిణామం ఇక బిజెపిలో కూడా రావాల్సి ఉంది. ఎందుకంటే బిజెపిలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. ఏ అంశంపైనా, తీసుకునే నిర్ణయంపైనా పార్టీలో చర్చించిన దాఖలాలు లేవు. గత పదేళ్లుగా నిరంకుశ విధానాలు సాగాయి. దేశం ఎటు పోతుందో ..ఏ నిర్ణయం తీసుకుంటున్నారో కూడా తెలియదు. ఎంతో హుందాగా, దేశం కోసం వాజ్‌పేయ్, అద్వానీ లాంటి వారు భారతీయ జనతా పార్టీని ఏర్పాటు చేసి,ప్రజల్లో కొత్త ఆశలను నింపారు. బిజెపిని ప్రజాస్వామ్య పార్టీగా, దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీగా తీర్చిదిద్దారు. కానీ వారి ఆశలు అడియాశలు అయ్యాయి. పెద్దలంతా తెరమరుగయ్యారు. పాతతరం నేతలకు ప్రవేశం లేకుండా చేశారు. ఒక క్రమపద్ధతిలో వారిని తప్పించారు. పార్టీలోనూ,పార్లమెంట్ లోనూ సీనియర్లు అన్న వాసన లేకుండా చేశారు. ఇప్పుడు పార్టీలో ఇద్దరి పెత్తనమే సాగుతోంది. అందుకే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కొరవడ్డది. చాయ్‌వాలాగా చెప్పుకుంటున్న మోడీ అధికారం చేపట్టిన తరవాత చేస్తున్న విన్యాసాలతో భారత ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. గత యూపిఎ ప్రభుత్వాన్ని గద్దె దింప, మోడీని అందలం ఎక్కించినందకు పదేళ్లుగా నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా గ్యాస్ ధరలు, జిఎస్టీ వాతలు చాలు.. ఈ దేశ ప్రజలు ఎంతగా దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారో చెప్పడానికి. ఇకపోతే నిరుద్యోగం ఎలాగూ పెరిగింది. ఉద్యోగ కల్పన లేదు. చివరకు ఆర్మీలో కూడా అగ్నివీర్ పథకం పేరుతో నాలుగేళ్ల సర్వీస్‌తో ఉద్యోగాల భర్తీ మొదల య్యింది. ఇంతకన్నా దారుణం ఉంటుందా అన్నద ఇచూడాలి. ఇకపోతే ఉద్యోగాల భర్తీ అన్నదే మర్చి పోయారు. సంస్థలను తెగనమ్మేయడం, బ్యాంకులను ముంచినోళ్లు దేశం దాటివెళ్లినా..చూస్తూ ఉండడం చూస్తున్నాం. ప్రజలు మామూలు బట్టలు కూడా కట్టుకోలేని దుస్థితిలో ఉంటే మోడీ మాత్రం ఖరీదైన సూట్లు వేస్తుంటారు. కట్టిన బట్ట మళ్లీ కట్టకుండా రంగురంగుల ఖరీదైన బట్టలు వేస్తున్నారు. చాయ్ అమ్మిన వ్యక్తి ఇంతగా ఎదిగనందుకు భారతీయ ప్రజలు ఆనందించాల్సిందే. అలా అందరూ ఎదిగితేనే మనదేశ జిడిపి, ఆర్థిక వ్యవస్థ బాగా ఎదిగినట్లుగా మోడీ ఎప్పుడు గుర్తిస్తారో చూడాలి. ఈ క్రమంలో పదేళ్ల కాలం గిర్రున తిరిగింది. అయోధ్య, 370 ఆర్టికల్ పేరు చెప్పి ఓట్లు అడిగినా ప్రజలు నమ్మలేదు. మోడీ పాలనలో నిజాయితీ లేదని గుర్తించారు. అందుకే అయోధ్యలోనూ ఓడించారు. ఇవన్నీ సత్యాలు. ఈ సత్యాలు మాట్లాడితే మోడీకి కోపం వస్తుంది. గత పదేళ్లలో విపక్షం గట్టిగా లేకపోవడం వల్ల వారిని గెంటివేసి పాలన చేశారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భారత ప్రజాస్వామ్యం గొప్పదనం ఇప్పుడు కనిపిస్తోంది. గడచిన పదేళ్లలో నరేంద్ర మోడీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపే అవకాశం వచ్చింది. రాష్ట్రపతి ప్రసంగంలో కనిపించిన అతిశయాలను ఎండగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఎన్నికల అనంతరం ఏర్పడిన కొత్త ప్రభుత్వ విధానాలను వెల్లడించాల్సిన రాష్ట్రపతి ప్రసంగం సొంత డబ్బా కొట్టుకునేలా పాత చింతకాయ పచ్చడిలా సాగింది. నీట్ దోషులను శిక్షిస్తామనడం తప్ప కొత్త విషయమేమీ చెప్పలేదు. పేపర్ లీక్ దోషుల్లో ఇసుమంత భయం కూడా లేకుండా పాలన సాగుతోంది. ఇటీవలి ఎన్నికల్లో ప్రజలు ప్రధానమైనవిగా భావించిన అధిక ధరలు, పెరిగిన నిరుద్యోగం వంటి సమస్యలను వాటికి పరిష్కారాలను లేదా కనీస ఉపశమనం కల్పించడం గురించైనా ప్రస్తావించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్న వైనాన్ని పదేపదే విమర్శిస్తున్నా వాటిగురించి ప్రస్తావించ కుండా ప్రభుత్వ సుపరిపాలన గురించి గొప్పలు చెప్పారు. ఎన్నికల్లో ముఖ్యంగా చర్చనీయాంశమైన అగ్నిపథ్ ఊసే ఎత్తలేదు. ముఖ్యమైన ఎలాంటి చర్చ లేకుండా గిలెటెన్ చేయడం, సభలో హోంమంత్రి వివరణ ఇవ్వాలని కోరినందుకు 140 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం వంటివన్నీ ఇక గతంలో చూశాం. గత పదేళ్లుగా దేశంలో మోడీ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న సంగతి వదిలేసి 1975 ఎమర్జెన్సీ గురించి రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు.

## సినీ పరిశ్రమకు సీఎం రేవంత్ పెట్టిన కండిషన్స్ ఇవే

రెడ్డి ఫ్రీ షరతులు విధించారు. మంగళవారం కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటి బ్యూరో డిపార్ట్మెంట్స్‌కు కేటాయించిన నూతన వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... సినీ పరిశ్రమలకు పలు కండిషన్లు పెట్టారు. సైబర్ క్రైమ్ , డ్రగ్స్ పై సినిమాల్లో అవగాహన కల్పించాలన్నారు. వందల కోట్ల బడ్జెట్ సినిమా అయినా సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై సినిమాకు ముందు ప్రదర్శించాలన్నారు. సినిమా టికెట్లు పెంచాలని ప్రభుత్వం దగ్గరకు వస్తున్నారని.. కానీ వీటిపై అవగాహన కల్పించడం లేదని ముఖ్యమంత్రి తెలిపారు.డ్రగ్స్, సైబర్ నేరాలపై సినిమాకు ముందు కానీ సినిమా తరువాత అయిన 3 నిమిషాలు వీడియోతో అవగానే కల్పించాలని... అలా కల్పించకపోతే వారి సినిమాలకు టికెట్లు పెంచే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అలాంటి నిర్మాతలకు, డైరెక్టర్‌లకు, తారాగణంకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు ఉండవని తేల్చిచెప్పేశారు. సినిమా థియేటర్లు యాజమాన్యాలు కూడా సహకరించాలని కోరారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై థియేటర్లలో ప్రసారం చేయకపోతే అలాంటి థియేటర్లకు అనుమతి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ

అనుమతి ఇవ్వడంపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు టీజీఎస్‌ఆర్టీసీలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని, ప్రజా రవాణా వ్యవస్థకు పెద్ద పీట వేస్తూ తమ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తోందని అన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఈ కొత్త బస్సులకు అనుగుణంగా నియమకాలు చేపడుతున్నట్లు వివరించారు. వీలైనంత త్వరగా 3035 పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు

## అక్రమ మైనింగ్ వ్యవహారం

దాదాపు రూ.300 కోట్ల రూపాయల వరకు ప్రభుత్వానికి నష్టం వాటిల్లే విధంగా చేశారని ఆరోపించారు.వారం రోజుల క్రితం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో పాటు సోదరుడి ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహించింది. మైనింగ్ తవ్వకాల్లో ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించకుండా ఎగ్గొట్టారని ఆరోపణలు వచ్చాయి. సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ పేరుతో మహిపాల్ రెడ్డి వ్యాపారం నిర్వహిస్తున్నారు. దాదాపు రూ.39 కోట్ల రూపాయల వరకు టాక్స్ ఎగ్గొట్టారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. మైనింగ్‌లో వచ్చిన లాభాలన్నీ రియల్ ఎస్టేట్‌తో పాటు బినామీ పేర్లతో వ్యాపారాలు కొనసాగించినట్లు తెలుస్తోంది. సంగారెడ్డి పటాన్‌చెరు పరిసర ప్రాంతాల్లో మహిపాల్ సోదరులు మైనింగ్ నిర్వహించినట్లు సమాచారం.

## ఇరు రాష్ట్రాల సిఎంల చర్చలు

ప్రజల ప్రతినిధిగా, రేవంత్ తెలంగాణ ప్రజల ప్రతినిధిగా సమస్యలపై చర్చిస్తారన్నారు. ముఖ్యమంత్రులు కలిసి మాట్లాడుకొని సమస్య పరిష్కరించుకోవడం తప్ప వేరే మార్గమే లేదన్నారు. పబ్లిక్ రంగ సంస్థల ఆస్తుల పంపకం, నదీజలాలు, ఉద్యోగుల విభజన అంశాలపై ఒక పరిష్కారం దొరుకుతుందన్నారు. కలిసి మాట్లాడుకుంటే పదేండ్ల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గతంలో సీఎంలుగా ఉన్న కేసీఆర్, జగన్ కలిసి భోజనం చేశారు తప్ప ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించలేదని కోదండరాం విమర్శలు గుప్పించారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలన అస్తవ్యస్తంగా తయారైందని హరీశ్‌రావు మండిపడ్డారు. పరిశుభ్రంగా ఉంచాల్సిన పల్లెలను ఎందుకు గాలికి వదిలేశారు అని హరీశ్‌రావు నిలదీశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ గ్రామపంచాయతీల్లో చెత్త సేకరణకు కేవలం 87 ట్రాక్టర్లు మాత్రమే ఉండేవి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 12,769 పంచాయతీల్లో 12,769 ట్రాక్టర్లను సమకూర్చి చరిత్ర సృష్టించింది. కేంద్రం గ్రామపంచాయతీలకు ఇచ్చే అవార్డుల్లో తెలంగాణ పల్లెలు లేకుండా అవార్డులు లేవు. తెలంగాణ పల్లెలు, మండలాలు,జిల్లాలు ఉత్తమంగా నిలిచాయి. కానీ కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీ లు కూనరిల్లుతున్నాయి. పల్లెలు కన్నీరు పెట్టే పరిస్థితి ఉంది. మురికి కూపాలుగా మారుతున్నాయి. డీజిల్ పోయించుకునే పరిస్థితి లేదు. ట్రాక్టర్లు మూలకు పడ్డాయి. ఇది ఇవాళ పరిస్థితి. కొన్ని చోట్ల పంచాయతీ సెక్రటరీలు అప్పులు చేసి డిజీల్ పోయిస్తున్నారు.

నా నియోజకవర్గానికి నిన్న వెళ్లాను.. స్పష్టంగా అధికారులతో మాట్లాడిన తర్వాతనే మాట్లాడుతున్నాను. కరెంట్ బిల్లులు కట్టేందుకు కూడా గ్రామపంచాయతీల వద్ద డబ్బుల్లేవు. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంట్ బిల్లులు సయమానికి కట్టేవారు. ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు డబ్బులు, పారిశుధ్య కార్మికులు వేతనాలు ఇచ్చేవారు. ఇప్పుడు పాలనా అస్తవ్యస్తంగా తయారైంది అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంచాయతీల్లో డబ్బుల్లేక చెత్త పేరుకుపోయింది. స్పెషల్ డ్రైవ్ లేదు. ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. ప్రజా ప్రభుత్వంలో పారిశుద్ధ కార్మికులకు స్థానం లేదా..? ఒకటో తారీఖున జీతాలు ఇవ్వారా..? అంటురోగాల బారిన పడితే ఎలా..? పల్లెల మీద సమీక్ష ఎందుకు చేయట్లేదు. చివరకు సర్పంచ్‌లు పోయి గవర్నర్‌కు మొర పెట్టుకునే పరిస్థితి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంలో. వేతనాలు అందక కార్మికులు ధర్నాలు చేస్తున్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి. బ్లీచింగ్ పౌడర్ నీళ్లల్లో కలపాలి. గడ్డి మందు లేదు. అస్తవ్యస్తం అయిపోయింది ప్రజా పాలన. పల్లెలను ఎందుకు గాలికి వదిలేశారు అని హరీశ్‌రావు నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లెల ప్రగతికి నెలకు రూ. 275 కోట్లు, ఏడాదికి రూ. 3,330 కోట్లు ఖర్చు పెట్టామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ నిధులన్నింటిని పారిశుద్ధ్య నిర్వహణకు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు కేటాయించ లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. పట్టణాల్లో కూడా మున్సిపాలిటీలకు ఏడాదికి రూ. 1700 కోట్లు ఇచ్చాం. మీరు వచ్చి ఏడు నెలలు అయినా ఏడు పైసలు కూడా ఎందుకు ఇవ్వలేదు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయాలనుకుంటున్నారా..? మలేరియా, డెంగీ వంటి వైరల్ ఫివర్ నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు ఎందుకు..? బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతికి గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేశాం. దాదాపు ఈ రెండింటికి గత ఐదేండ్లలో రూ. 20 వేల కోట్లు ఖర్చు పెట్టింది బీఆర్ఎస్. ఏడు నెలల కాలంలో 20 పైసలు కూడా ఖర్చు పెట్టలేదు కాంగ్రెస్ గవర్నమెంట్. ఇది బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా.. అని హరీశ్‌రావు తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు కూడా ఏడు నెలలుగా జీతాలు అందడం లేదు. తక్షణమే పారిశుధ్య కార్మికులతో పాటు జడ్పీటీసీ, ఎంపీటీసీలకు జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం పోకడ. పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్నారు. తమ ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో అడడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అనే ఒక కొత్త పోస్టును క్రియేట్ చేశారు. పారిశుధ్య నిర్వహణ, పల్లెల అభివృద్ధి కోసం వారి సేవలను వినియోగించుకున్నాం. ఇప్పుడు ఆ వ్యవస్థను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరవండి. పల్లెలను గాడిన పెట్టండి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి హరీశ్‌రావు సూచించారు.

## అతిపెద్ద సమస్యగా సైబర్ క్రైమ్

నేర న్యాయ చట్టాలపై కూడా పోలీసులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని, హత్య, అత్యాచారం కన్నా ఈ కాలంలో సైబర్ నేరాలే పెద్దవిగా మారాయన్నారు. మధ్యతరగతి, పేదలే సైబర్ నేరాలకు గురవుతున్నారని, విద్యార్థులు ఎక్కువగా గంజాయికి బానిసలుగా మారుతున్నారని, సమర్థత ప్రదర్శించిన అధికారులకు పదోన్నతులు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిది అని, మనం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య డ్రగ్స్, సైబర్ నేరాలు అని, డ్రగ్స్ నేరగాళ్లు తెలంగాణ నేలపై అడుగు పెట్టాలంటే భయపడాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. చిరంజీవి ముందుకొచ్చి డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన వీడియో ఇచ్చారని, డ్రగ్స్‌పై పోరాడుతున్న చిరంజీవిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రేవంత్ ప్రశంసించారు. సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత సినీ పరిశ్రమపై ఉందని, టికెట్లు ధరలు పెంచాలని సినీ పెద్దలు తమ దగ్గరకు వస్తున్నారన్నారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై సినీ పరిశ్రమ అవగాహన కల్పించడం లేదన్నారు. పోలీస్ వ్యవస్థకు కావాల్సిన నిధులు, అధికారులను కేటాయించామని తెలిపారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ క్రైమ్. నేరాలను ఎదుర్కోవడంలో రాష్ట్రంలో సైబర్ క్రైం టీమ్ సమర్ధవంతంగా పని చేస్తోందన్నారు. వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. డ్రగ్స్ మహమ్మారితో కుటుంబం, వ్యవస్థ నాశనమవుతాయి. దురదృష్టవశాత్తు గల్లీ గల్లీలో డ్రగ్స్ వాడకం విచ్చలవిడిగా పెరిగింది. ఈ క్రమంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాం. గంజాయి మత్తులో నేరాలు జరుగుతున్నాయి. చిన్నారులపై దాష్టీకం జరుగుతున్న ఘటనలకు కారణం మాదకద్రవ్యాలే. తెలంగాణ యువకులు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా.. సమస్యలపై పోరాటం చేసే సమర్థులుగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణలో సమర్ధవంతంగా పనిచేసినవారికి పదోన్నతి కల్పిస్తాం. ఇందుకు సంబంధించి శాసనసభలో చర్చించి చట్టాన్ని రూపొందిస్తాం. మీడియా.. రాజకీయ వివాదాలపై కాకుండా సమాజంలో సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. ఇలాంటి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మీడియాపై ఉంది అని రేవంత్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్రీ షరతులు విధించారు. సైబర్ క్రైమ్ , డ్రగ్స్ పై సినిమాల్లో అవగాహన కల్పించాలన్నారు. వందల కోట్ల బ్జడెట్ సినిమా అయినా సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై సినిమాకు ముందు ప్రదర్శించాలన్నారు. సినిమా టికెట్లు పెంచాలని ప్రభుత్వం దగ్గరకు వస్తున్నారని.. కానీ వీటిపై అవగాహన కల్పించడం లేదని ముఖ్యమంత్రి తెలిపారు.డ్రగ్స్, సైబర్ నేరాలపై సినిమాకు ముందు కానీ సినిమా తరువాత అయిన 3 నిమిషాలు వీడియోతో అవగాహన కల్పించాలని... అలా కల్పించకపోతే వారి సినిమాలకు టికెట్లు పెంచే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అలాంటి నిర్మాతలకు, డైరెక్టర్‌లకు, తారాగణంకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు ఉండవని తేల్చిచెప్పేశారు. సినిమా థియేటర్లు యాజమాన్యాలు కూడా సహకరించాలని కోరారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై థియేటర్లలో ప్రసారం చేయకపోతే అలాంటి థియేటర్లకు అనుమతి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. టీవీ ఛానల్లు కూడా ఇలాంటి నేరాలపై అవగాహనకు సంబంధించిన ప్రకటనలు ప్రసారం చేయాలన్నారు. థియేటర్లలో డ్రగ్స్ నియంత్రణ కోసం ఉచితంగా వీడియో ప్రదర్శించాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. డ్రగ్స్ నియంత్రణ కోసం చిరంజీవి వీడియో సందేశం పంపారని గుర్తుచేశారు. దేశంలోని యువత డ్రగ్స్ బారిన పడొద్దని అవగాహన కార్యక్రమంలో భాగమైనందుకు మెగాస్టార్ చిరంజీవిని అభినందిస్తున్నానని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు అలాంటి వాళ్లు చాలా మంది ముందుకు రావాలని.. సమాజం నుంచి ఎంతో తీసుకుంటున్న సినిమా వాళ్లు, కొంతైనా తిరిగి ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని.. వాటి నియంత్రణకు కృషిచేయాలని కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# రైతు బాగుంటేనే దేశ ప్రగతి

**- కాంగ్రెస్ పాలనలో పెరిగిన ఆత్మ హత్యలు**
**- రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**
**- మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు డిమాండ్**



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : రైతు బాగుంటేనే దేశం ప్రగతి పథం లో పయనిస్తుందని, కాంగ్రెస్ పాలనలో మళ్ళీ రాష్ట్రంలో ఆత్మ హత్యలు పెరిగాయని బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధిర అసెంబీ నియోజకవర్గం లోని చింతకాని మండలం పొద్దుటూరు గ్రామం లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని నామ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రైతు భోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య విషయం తెలుసుకున్న నామ ఆవేదనకు చెందారు వెంటనే రైతు తండ్రి పెద్ద వీరయ్య తో చరవాణి లో మాట్లాడి, ఆత్మహత్య కు గల కారణాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్ 276, 277లో గల బోజడ్ల ప్రభాకర్, వీరభద్రయ్య భూమిలో దగ్గర్లో గల చెరువు నుండి మొరం తోలించుకుంటే కొందరు వ్యక్తులు కక్ష పూరితంగా వ్యవహరించి రైతు పొలం లో జేసీబీ లో పొక్లైన్తో తో మట్టిని చెల్లా చెదురు చేయడం దారుణమని, రైతు ఎన్ని సార్లు అధికారాలకు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోవటం శోచనీయమని నామ ఆవేదన వ్యక్తం చేసారు. రైతు ప్రభాకర్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన నామ వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం తో పాటు గా కుటుంబంలో ఒకరికి ఉ ద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతు భోజడ్ల ప్రభాకర్ న్యాయం చేయమని వేడుకున్న అతని విజ్ఞప్తి పట్ల కనుకరించకుండా రైతును ఇబ్బంది పెట్టి ఆత్మహత్య కు బాధ్యులైన వారి పై చర్యలు తీసుకునేలా ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించిటం తో వారు ఎంతటి వారు అయినా వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నామ డిమాండ్ చేసారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో లో రైతు సంక్షేమానికి కెసిఆర్ పెద్ద పీట వేశారని నామ ఈ సందర్భంగా గుర్తు చేసారు.





# కోర్టు ఆదేశాలిచ్చింది.. అధికారులు అమలుచేయడం లేదు

**- నీళ్లు, కరెంటు లేక ఏడేండ్లుగా కాలనీ వాసుల తీవ్ర ఇబ్బందులు**
**- ఏడేండ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించండి**
**- జిల్లా మంత్రులు, అధికారులు మా సమస్యలకు పరిష్కారం చూపండి**
**- విలేకరుల సమావేశంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి కృష్ణ**

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ఖమ్మం జిల్లా అర్బన్ మండలం వెలుగుమట్ల రెవెన్యూ వినోబా నవోదయ కాలనీ ప్రజలకు కనీస వసతులు నీళ్లు, కరెంటు కల్పించమని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన అధికారులు పరిష్కరించడం లేదని నూతన ప్రభుత్వంలోని జిల్లా మంత్రులు మా సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి కృష్ణ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గత ఐదేండ్లుగా ప్రత్యక్ష పోరాటం చేస్తున్న క్రమంలో హైకోర్టు వారి నుండి మంచి నీళ్ళు, కరెంట్ తో పాటు కనీస వసతులు కల్పించమని ఇచ్చిన ఉత్తర్వులను అధికారులు అమలుచేయడంలేదన్నారు. ఆ సమస్యల పరిష్కారం కొరకు స్థానిక కలెక్టర్ వారి కార్యాలయంకు కాలనీ ప్రజలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసేందుకు పోలీస్ వారు అనుమతి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్ కు హైకోర్టు ఉత్తర్వులతో పాటు మా సమస్యలను చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వాలని, లేదా స్వయంగా కలెక్టర్ కాలనీని సందర్శించి సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు. గత ఏడేండ్లుగా పోరాడి ఇండ్ల స్థలాలు సాదించుకొని జీవనం కొనసాగిస్తున్నామని, కరెంట్, నీళ్లు కనీస వసతులు లేక పిల్లలతో కఠికచీకటిలో దుర్భర జీవితం గడుపుతున్నామని జిల్లా మంత్రులు, నూతన జిల్లా అధికారులు మా సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా కమిటీ సభ్యులు కొప్పెర వెంకన్న, గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంకిడి లింగరాజు, షేక్ అక్తర్ ఉన్నిషా బేగం, దంతోజు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**





హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు: దేశవ్యాప్తంగా నిన్నటి నుండి అమలవుతున్న నూతన క్రిమినల్ న్యాయ చట్టాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ముమ్మర ప్రచారం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నూతన క్రిమినల్ న్యాయ చట్టాలతో రూపొందించిన క్రిమినల్ మేజర్ యాక్ట్స్ పుస్తకాలను పోలీస్ స్టేషన్లకు పంపిణీ చేసే కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ అధికారులకు ఈ పుస్తకాలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నూతన నేర చట్టాల ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం అందించడం జరగడంతో బాటు, సమయం ఆదా అవుతుందని. ఈ నూతన నేర చట్టాలపై అన్ని వర్గాల అవగాహన కల్పించే విధంగా తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రచారం జరిపించాలని సూచించారు. ఈ కార్యక్రమములో పోలీస్ శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ రాగ్యానాయక్, ఎసిపిలు జితేందర్ రెడ్డి, డేవిడ్‌రాజు, ఇన్స్పెక్టర్లు శ్రీధర్‌రావు, సంజీవ్,ఎస్.ఐ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# జూలై 04న దేశ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

**- దేశ విద్యారంగాన్ని అబాసుపాలు చేస్తున్న మోదీ**
**- నీట్ స్కామ్ పై సమగ్ర విచారణ జరిపించాలి**
**- నెట్ రద్దు చేయడం ద్వారా నష్టపోయిన అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలి**
**- దేశంలో పాఠశాలల మూసివేతను ఆపాలి**
**- ప్రైవేట్, కార్పొరేట్ ఫీజులను నియంత్రణ చేయాలి**
**- విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు.**





హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు: ఈ నెల 04న భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు ఈ బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు తెలిపారు. హన్మకొండ లోనీ రాంనగర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్లో పాల్గొన్న టి.నాగరాజు మాట్లాడుతూ దేశంలో మోదీ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని ,పేపర్ లీకులు, స్కామ్లు ,పరీక్షలు రద్దు ద్వారా దేశ ప్రతిష్టను అంతర్జాతీయంగా పరువు తీశారని నీట్ పేపర్ లీకైందనే నిజాలను బీహార్ ఎర్పాటు చేసిన సిట్ తెల్చిందని ,లీకైనట్లు నిందితులు అంగీకరించిన తర్వాత కూడా కేంద్రం విచారణ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు.కేవలం గ్రేస్ స్కోర్ కార్డు రద్దు చేసి వారికి పరీక్ష నిర్వహించి దీని నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. నీట్ పరీక్ష తో పాటు నెట్, నెట్ సిఐఎస్సిఆర్ పరీక్షలు రద్దుచేశారంటేనే విద్యా విధానం పట్ల చిత్తశుద్ధి అర్ధం అవుతోంది అని తెలిపారు. దేశంలో నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారు అని విమర్శించారు. పాఠశాలల మూసివేతను నిరసనగా కెజీ నుండి పిజీ వరకు విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్, జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లడుతూ....మన రాష్ట్రంలో కూడా నీట్ లీకేజీ వల్లన విద్యార్థులు ర్యాంకులు మారి గందరగోళం ఏర్పడింది అని ,అత్యున్నత వైద్య విద్య అమ్మకానికి పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో కూడా ప్రైవేట్, కార్పోరేట్ ఫీజులు దందా నియంత్రణ చేయాలని విద్యాసంస్థల బంద్ జయప్రదం చేసి సహాకరించాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్, జిల్లా ఉపాధ్యక్షులు పరిమళ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్ మంద వికాస్ వివేక్ వెంకటేష్ అజయ్ వరప్రసాద్ పాష తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సౌకర్యాల ఏర్పాట్లు పై జిల్లా సంక్షేమ శాఖ. పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ జిల్లా లోని అంగన్ వాడి కేంద్రాల్లో ఎక్కడెక్కడ మరుగుదొడ్లు. తాగునీటి వసతి అవసరం ఉందో గుర్తించి వాటిలో వేగంగా నిర్మాణాలు ప్రారంభించాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్పందిస్తూ 154 అంగన్వాడి కేంద్రాలలో తాగునీటి వసతి 10 కేంద్రాలలో అప్డేషన్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆయా కేంద్రాల్లో వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ బడులలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వారం గడువు లోపు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వేగవంతంగా నాణ్యతగా పనులు పూర్తి చేయాలని అన్నారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాలు లక్ష్మీ భాయ్. జిల్లా పంచాయతీ రాజ్ శాఖ కార్య నిర్వహణ ఇంజనీర్ మల్లయ్య. సిడిపిఓలు. సూపర్వైజర్లు. ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# న్యాయ పోరాటానికి జర్నలిస్టులు సిద్ధం కావాలి

**- జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిలు అంబటి స్వామి, పవన్ కుమార్**

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా జర్నలిస్టులు తమ న్యాయమైనహొ హక్కులు సాధించుకోవడానికి న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని జెడ్పి కార్యాలయంలో మంగళవారం వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ లు మాట్లాడుతూహొ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పై హొరానున్న రోజుల్లో ప్రతి ఒక్క జర్నలిస్టు ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయ పోరాటానికి సంసిద్ధం కావాలని, పోరాటాల ద్వారానే ఏదైనా సాధించవచ్చని వారుహొ దిశా నిర్దేశం చేశారు.హొ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఐడీ కార్డుల కోసం ఫోటోలు ఇవ్వాలని వారు కోరారు. త్వరలో ఐడీ కార్డుల పంపిణీ చేయడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారామ్ కు పూల మొక్క ఇచ్చిహొ మర్యాద పూర్వకంగా కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలోహొ సలహాదారులు పి సురేష్ శెట్టి, జిల్లా ఉపాధ్యక్షులు డి.రవిప్రసాద్, ఆంజనేయులు, హుస్సేన్, కోశాధికారి జి. రామకృష్ణారెడ్డి, కార్యదర్శులు కడమంచిహొ శేఖర్, సాయిరాం, శివన్న, గంధం రవి,విష్ణు, నరసింహారాజు, మహమ్మద్ జియా, అరుణ్ కుమార్, సూగూరు రమేష్, మనోహర్, సురేష్‌హొ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు అత్యధికంగా జరగాలి

## - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి భేటీ అయ్యారు. పేదవారు ప్రసవాలు కొరకు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వెలకు వేలు డబ్బులు వృధా చేసుకుంటున్నారని తద్వారా వారి ఆర్థిక స్థితిగతులు దెబ్బతింటున్నాయని అన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు వారి పరిధిలోని ప్రతి గర్భిణీ తో ముఖాముఖి మాట్లాడుతూ వారికి ప్రభుత్వం ఆస్పత్రిపై అవగాహన నమ్మకం కల్పించాలని సూచించారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లే ప్రతి 100 మంది గర్భిణీలలో 75% డిజెరియన్ చేస్తున్నారని తెలిపారు. అదే ప్రభుత్వ ఆస్పత్రులలో 40 శాతం ప్రసవాలు సిజేరియన్ ద్వారా జరుగుతున్నాయన్నారు దీనిని మరింత తగ్గించాల్సిన అవసరం ఉందని దానికి తోడు ప్రైవేట్ ఆస్పత్రికి కాకుండా ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రస వాలు జరిపేందుకు కృషి చేయాలని అన్నారు..

# విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి

## - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు: ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం పెద్దమందడి మండలం మోజెర్ల గ్రామం ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు గదిని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చేతుల మీదిగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పుస్తకాల పంపిణీలో దుస్తుల పంపిణీలో భోజనం ఏర్పాట్ల లో ఎక్కడ ఎలాంటి నిర్లక్ష్యం వహించ రాదని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యుగేందర్. పెద్దమందడి మండల ఎంఈవో జయశంకర్ ను ఆదేశించారు చిత్రంలో శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి పెద్దమందడి మండల ఎంపిపి రఘు ప్రసాద్. కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి. అమ్మపల్లి మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్. మాజీ ఎంపిటీసీ రామచంద్రయ్య గౌడ్. జిల్లా గణపురం సింగల్ బండ డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి. జడ్పిటిసి వెంకటస్వామి. మాజీ ఎంపిటిసి చాపల సత్య రెడ్డి. వెల్టూరు శ్రీనివాస్ రెడ్డి. మనిగిల్లా తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బంగారం, నగదు ఉన్న బ్యాగ్ చోరీ

భీమవరం,జూలై2 తెలంగాణ ముచ్చట్లు : పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో భారీ దొంగతనం జరిగింది. ఆర్టీసీ బస్టాండ్‌లోరూ. 11 లక్షల నగదు, 4 వందల గ్రాముల బంగారం బ్యాగ్ చోరీకి గురైంది. గుంటూరుకు చెందిన ఓ వ్యాపారి నరసాపురం నుంచి నగదు బంగారం తీసుకువెళుతుండగా ఈ ఘటన జరిగింది. భీమవరం వెళ్లే బస్సు రద్దీగా ఉండడంతో తన బ్యాగ్‌ను బస్సు కిటికీలోంచి బస్సులో వేశాడు. అయితే బస్సు ఎక్కి చూసుకునేసరికి బ్యాగ్ కనిపించలేదు. దీంతో బాధితుడు ఆందోళన చెందుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# పోరిక బలరాంనాయక్ ను టి పి సి సి అధ్యక్షునిగా నియమించాలి

## ...ఆదివాసి గిరిజన సంఘా లు కాంగ్రెస్ అధిష్టానానికి పిలుపు



తెలంగాణ ముచ్చట్లు (హనుమకొండ) :వరంగల్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్ ను టీపీసీసీ అధ్యక్షులుగా నియమించాలని హనుమకొండ నక్కల గుట్టలోని హరిత కాకతీయ హోటల్లో ఆదివాసి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గిరిజన ఐక్య సంఘాల ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. సమావేశాని ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు బానోత్ నవీన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తుడుందెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సిద్ధబోయిన లక్ష్మీనారాయణ,మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి బాదావత్ రాజు, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సమ్మయ్య రాథోడ్, బీఎస్పీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కన్నం సునీల్, పాల్గొని మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో కేంద్ర సహాయ మంత్రిగా కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా, అనునిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వ్యక్తిగా, అందర్నీ అన్ని కులాలను కలుపుకొని పోయే వివాదరహితుడుగా అనుభవం కలిగిన వ్యక్తిగా, మొన్న జరిగిన ఎంపీ ఎన్నికల్లో మూడున్నర లక్షల అత్యధిక భారీ మెజార్టీతో విజయం సాధించి ఆదివాసి గిరిజనుల ఆదరాభిమానాలు పొందిన నాయకుడు బలరాం నాయక్ సామాజికంగా అన్ని వర్గాల కోసం పనిచేసే వ్యక్తిత్వం కల వ్యక్తి కావున బలరాం నాయక్ గారిని టీపీసీసీ ప్రెసిడెంట్ చేయాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారిని అలాగే సోనియా గాంధీ జాతీయ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,ఏఐసీసీ ఇన్చార్జ్ దీప్దాస్ మున్సి, రాష్ట్ర మంత్రివర్గాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అందర్నీ సవినయంగా విన్నవిస్తున్నాం. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఎస్టీ తెగలలో ఎవ్వరికి ఈపదవి దక్కలేదు. ఏఐసీసీ టి పి సి సి స్థాయిలో బలరాం నాయక్ అధిష్టానం పెద్దలతో సత్సంబంధాలు ఉన్న కారణంగా టీపీసీసీ ప్రెసిడెంట్ గా నియమించాలని కోరడం జరిగింది.గతంలో స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రావడానికి గిరిజన ఆదివాసి తెగలే కారణమని వారి అండ దండలతోనే ఈ ప్రభుత్వం ఎన్నుకోవడం జరిగిందని పలుమార్లు ప్రకటించిన విషయం మనందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో మా ఎంపీ పోరిక బలరాం నాయక్ కుటీపీసీసీ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవాలని జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానానికి, గిరిజన ఐక్య సంఘాల ఆధ్వర్యంలో మా విజ్ఞప్తి. ఈ సమావేశంలో తెలుగు యూనివర్సిటీ విద్యార్థి ప్రొఫెసర్ బాబురావు, ప్రొఫెసర్ సమూలాల్ నాయక్, ఐఓసీఎల్ రిటైర్డ్ ఎంప్లాయ్ నందా నాయక్, ఎన్ఐటి రిటైర్డ్ ఎంప్లాయ్ సామల నాయక్, ప్రొఫెసర్ బూర ముత్యలింగం, లంబాడ లైవ్ ఐక్యవేదిక డిస్టిక్ అధ్యక్షులు లావుడియా రాజు నాయక్, భూక్య మోహన్ మాజీ జెడ్పిటిసి వీరమ్మ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు జయ బాయ్, మహిళా ఉద్యోగుల సంఘం జిల్లా నాయకురాలు మహిళా ఉద్యోగుల సంఘం జిల్లా నాయకురాలు అర్పిత, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు మేడా రంజిత్ కుమార్, రాజ్ కుమార్, కూడా కిషన్ నాయక్ బంగారు నాయక్, సుధాకర్ నాయక్ ఉషణ పాల్గొన్నారు

# హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి గారు తన సొంత నిధులతో వెూజర్ల, మద్దిగట్ల, మంగంపల్లి, గ్రామాలలో ఏర్పాటు చేయించిన హైమాస్ట్ లైట్లను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇలాంటి హైమాస్ట్ లైట్లు అవసరమని దాతలు ముందుకు వచ్చి గ్రామాలలో ఇలాంటి లైట్లు ఏర్పాటుచేసి వెలుగులు నింపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్ , పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి, అమ్మపల్లి మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ ఎంపిటీసీ రామచంద్రయ్య గౌడ్, ఖిల్లాఘన్నపురం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ చాపల సత్య రెడ్డి, మాజీ సర్పంచ్ వెల్టూరు శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, జయపాల్ రెడ్డి,రాఘవేందర్ శెట్టి, వెంకటరామిరెడ్డి, కొత్తకోట శేఖర్, డీలర్ శ్రీనివాస్, వివేక్, టైలర్ రవి రామాంజనేయులు, రాఘవేందర్, రామ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డిని కాంగ్రెస్‌లోకి రానీయం

## కొత్తపేట చౌరస్తాలో సబిత దిష్టిబొమ్మ దగ్ధం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : తన స్వార్ధం కోసం తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి సీఎల్పీని టీఆర్ఎస్‌లో విలీనం చేయడంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే సబితారెడ్డి అధికార దాహంతో తిరిగి కాంగ్రెస్‌లోకి రావడానికి ప్రయత్నించడం సహించరానిదని ఆ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సబితారెడ్డి కాంగ్రెస్‌లోకి వస్తున్నారన్న సమాచారంతో ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్ల పార్టీ ఆధ్వర్యంలో కొత్తపేట చౌరస్తాలో సబితారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 2018 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై గెలిచిన 12మంది ఎమ్మెల్యేలు పార్టీ పిరాయించడానికి ముఖ్య పాత్ర పోషించిన సబితారెడ్డి తన రాజకీయ స్వార్ధం, అధికార దాహంతో తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని దుయ్యబట్టారు.





# అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలి

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి, చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ శాఖలకు సంబంధించి నియోజకవర్గంలో చేపడుతున్న పనుల పూర్తికి అధికారులు వ్యక్తిగత శ్రద్ధ చూపాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖచే నియోజకవర్గ పరిధిలో సిఆర్ఆర్, ఎంఆర్ఆర్, పిఎంజిఎస్ వై, ఎస్డీఎఫ్, సాట్స్, ఎన్ హెచ్ఎం, ఎంపిలాడ్స్, డిఎంఎఫ్టి, ఏపిపిసి, పిఎంఏఏజివై, జిపి వర్క్స్, ఇజిఎస్ తదితర గ్రాంట్ల క్రింద రూ. 11904.48 లక్షల అంచనాలతో 964 పనులు మంజూరు కాగా, 577 పనులు పూర్తయినట్లు, 91 పనులు పురోగతిలో వుండగా, 296 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదని తెలిపారు. పురోగతిలో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని, ఇంకనూ ప్రారంభం కాని పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే ఇతర ప్లాన్, ప్లాన్, నాన్ ప్లాన్, ఆర్డీఎఫ్, ఎస్సిఎస్డీఎఫ్, ఎస్టీఎస్డీఎఫ్, సీఆర్ఎఫ్ పద్దుల క్రింద చేపట్టిన పనుల పూర్తికి కార్యాచరణ చేసి, పనుల పరిస్థితిపై నివేదిక సమర్పించాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి రోడ్లు భవనాల శాఖ స్వాధీనం చేసుకొనే రోడ్ల ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మంజూరు కావాల్సిన, ప్రభుత్వానికి డివియేషన్ కొరకు పంపాల్సిన పనుల వివరాలు సమర్పించాలన్నారు. ఏ ఏ రోడ్లకు కేంద్రం నుండి, ఏ ఏ రోడ్లకు రాష్ట్రం నుండి నిధుల సేకరణ చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 13 ఆరోగ్య ఉపకేంద్రాలకు భవనాల నిర్మాణం చేపట్టగా, 9 నిర్మాణాలు పూర్తి అయినట్లు, మిగతావి ప్రగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. చెల్లింపులు హోల్డ్ లో ఉన్న పనులు, చాలా కాలం నుండి చెల్లింపులకు వేచివున్న పనుల వివరాలు సమర్పించాలన్నారు. స్థల సమస్యలు ఉన్న పనులు శాఖల సమన్వయం తో వెంటనే పరిష్కారం చేయాలని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులకు స్థల సేకరణ కు సహకరించాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు భూసేకరణ వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇఇ వెంకట వేణు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, నియోజకవర్గ మండలాల తహశీల్దార్లు, పీఆర్, ఆర్ అండ్ బి శాఖల డిఇ లు, ఏఇలు పాల్గొన్నారు.

# మోదీ ప్రపంచంలో అవన్నీ సాధ్యమే:రాహుల్

న్యూఢిల్లీ,జూలై2 :లోక్‌సభలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. మోదీ ప్రపంచంలో నిజాలను చెరిపేస్తారు. కానీ వాస్తవ ప్రపంచంలో అది సాధ్యం కాదు. నేను చెప్పాలనుకున్న నిజం చెప్పాను. వారు కావాలంటే అంతా తొలగించుకోని. నిజం ఎప్పటికీ నిజమే అని రాహుల్ స్పష్టం చేశారు. పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యే ముందు ఆయన మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా పై విధంగా సామాధనం ఇచ్చారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273

# సీతారామ ప్రాజెక్టు పనులు త్వరలో పూర్తి చేస్తాం

## -రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి







ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : సీతారామ ప్రాజెక్టు పనులు వచ్చే ఒకటిన్నర సంవత్సరాల్లో పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం తిప్పిరెడ్డిగూడెం, దమ్మాయిగూడెం, బీరోలు, కూసుమంచి మండలం పోచారం, నర్సింహులగూడెం గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్, టన్నెల్ నిర్మాణ పనులను తనిఖీలు చేశారు. పూర్తయిన పనులు, ఇంకనూ చేయాల్సిన పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయుటకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆనాడు వైఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రూ. 2500 కోట్ల అంచనాలతో సుమారు 2.75 లక్షల ఎకరాల సాగులోకి తేవాలని చేపట్టినట్లు తెలిపారు. ఆ ప్రభుత్వం పనులు చేపట్టి, 50 శాతం డబ్బులు ఖర్చు పెట్టగా, తదుపరి ప్రభుత్వం మారి, వచ్చిన గత ప్రభుత్వం రీడిజైన్ పేరుతో, ఆ ప్రాజెక్టుకు సీతారామ ప్రాజెక్టుగా నామకరణం చేసి, 18 వేల కోట్లకు అంచనాలు పెంచి, 8 వేల కోట్లు ఖర్చు పెట్టినను ఒక్క ఎకరానికి నీరందించలేదన్నారు. ప్రభుత్వం రాగానే ప్రాజెక్టు పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు, మొదటి లిఫ్ట్ వెట్ రన్ చేపట్టినట్లు, రెండో లిఫ్ట్ వెట్ రన్ అతిత్వరలో చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. సీతారామ ప్రాజెక్టు నుండి ఎన్ఎస్పి కెనాల్ వరకు ఏన్కూరు దగ్గర రూ. 100 కోట్ల అంచనాలతో లింక్ కెనాల్ చేపట్టి, 1.52 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, అనేక మైనర్ సాగునీటి వనరుల స్థిరీకరణ చేపడుతున్నట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్టుకు నీటి నిల్వకై జలాశయం లేనందున, వ్యవసాయానికి పనికిరాని భూమిని గుర్తించి, 10-12 టీఎంసీ నీటి నిల్వకు ప్రణాళిక చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ దిశగా అధికారులు పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్నేరు నుండి ప్రతి సంవత్సరం 38-40 టీఎంసీల నీరు వృధాగా ప్రకాశం బ్యారేజి ద్వారా సముద్రంలో కలుస్తున్నట్లు, దీనికై 9.6 కి.మీ. కెనాల్ త్రవ్వి,గ్రావిటీ ద్వారా 35 టీఎంసీ ల నీరు పాలేరుకు వచ్చే అవకాశం ఉన్నట్లు నిర్ధారణ అయిందని, ఆర్థికంగా ఎంతమేర అవుతుందో ప్రణాళిక చేసి చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి అన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నట్లు, ఇంకా కొన్నిచోట్ల భూసేకరణ జరగాల్సి ఉందని, రైతులు సహకరించాలని ఆయన అన్నారు. ఎస్ఆర్ఎస్పి కి గత సంవత్సరం రైతుల నుండి భూమి తీసుకున్నగాని, నీరు ఇవ్వలేదని, ఈ సీజన్ లోనే ఎస్ఆర్ఎస్పీ ద్వారా చివరి ఎకరాకు నీరు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఇర్రిగేషన్ ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్య ఏదొచ్చినా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

- భూముల అన్యాక్రాంతాన్ని సహించం - రైతు భరోసా, సాగు విత్తనాలపై పలు సూచనలు - గ్రామాల్లో అంతర్గత రోడ్లు, పాఠశాలల్లో సౌకర్యాలపై ఆరా - కొత్త గా ఆరు సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థలాలు చూపాలి - సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేయండి - వివిధ శాఖల అధికారులతో వేర్వేరు సమీక్షల్లో మంత్రి పొంగులేటి - ప్రజలకు ఇబ్బంది కలగనీయొద్దని ఆదేశాలు








ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు మీ చెంతకొస్తారని.. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా, జాప్యం జరగకుండా సత్వర చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో వేర్వేరుగా సమీక్షలు నిర్వహించారు. పలు సూచనలు చేయడంతో పాటు.. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అటవీ శాఖ వనమహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అందుకు సంబంధించిన పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు.

**వివిధ శాఖల వారీగా మంత్రి పొంగులేటి సమీక్షల వివరాలు..**

ఎంఆర్వోలతో..: పాలేరు నియోజకవర్గం లో ఎలాంటి భూమి అన్యాక్రాంతం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ శాఖకు సంబంధించి సమీక్షలో ఎం ఆర్ ఓ లను ఆదేశించారు. గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ధరణిలో పరిష్కారం కానివి తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**విద్యుత్ శాఖ వారితో..:** ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ఆరంభమైనందున సాగు లే న్లు, కనెక్షన్లకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి పొంగులేటి అన్నారు. కామంచికల్, వెంకటగిరి ఏదులాపురం, నేలకొండపల్లి, కొరట్ల గూడెం సబ్స్టేషన్ల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని కోరారు.

**వ్యవసాయ శాఖ:** రైతు భరోసా ను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి పొంగులేటి కోరారు. ప్రస్తుత సీజన్ కు సంబంధించి విత్తన కొరత లేకుండా చూడాలని, సరిపడా నిల్వలు అందుబాటులో ఉంచాలని సూచించారు.

కార్యాలయాలు తనిఖీ చేయండి..: తమ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాను తనిఖీ చేయాలని ఎంపీడీవోలకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. సమస్యలు గుర్తించి.. కీలకమైనవి తన దృష్టికి తేవాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయించాలని ఆదేశించారు.

**ఆర్అండ్ బీ, పంచాయతీరాజ్..:**

గ్రామాల్లో అంతర్గత రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, గుంతల సమస్య లేకుండా చూడాలని సూచించారు.

**నీటిపారుదల శాఖ వారితో..:** సాగు కాల్వలను పరిశీలించాలని, రైతులకు ఇబ్బంది రానీయవద్దని అన్నారు. అవసరమైన చోట చెక్ డ్యాముల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు..

**పాఠశాలలు సందర్శించండి..:** తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి.. లోటుపాట్లు గుర్తించాలని ఎంఈఓ లతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఉపాధ్యాయుల సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, అందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలని సూచించారు.

**అంగన్వాడీల సమస్య పరిశీలిస్తా..:** 60 ఏళ్లకు ఉద్యోగ విరమణ అంశం, రిటైర్డ్ అయ్యాక అంగన్వాడీ టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు రూ. లక్ష చొప్పున అందజేయాలని పలువురు అంగన్వాడీలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. కచ్చితంగా ఈ అంశాన్ని పరిశీలిస్తానని అభయమిచ్చారు.

# 4న సింగూరు జలాలు బంద్

## తాగునీటి సరఫరాకు అంతరాయం

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : హైదరాబాద్ మహానగరానికి గురువారం సింగూరు జలాల సరఫరా బంద్ కానున్నది. నగరంలోని పలు ప్రాంతాలకు దాదాపు 24గంటల పాటు తాగునీటి సరఫరాలో అంతరాయం తలెత్తనుంది. నగరానికి తాగునీటిని సరఫరా చేసే సింగూరు 3, 4 ఫేజ్‌లకు విద్యుత్‌ను సరఫరా చేసే 132 కేవీ పెద్దాపూర్, కంది సబ్‌స్టేషన్లలో టీజీ ట్రాన్స్‌కో అధికారులు గురువారం ఉదయం ఏడు గంటల నుంచి శుక్రవారం ఉదయం ఏడు గంటల వరకు మరమ్మతు చేయనున్నారు. దీంతో షేక్‌పేట్, జూబ్లీహిల్స్, సోమాజిగూడ, బోరబండ, మూసాపేట్, నల్లగండ్ల, చందానగర్, హుడా కాలనీ, హఫీజ్‌పేట్, మణికొండ, నార్సింగి, మంచిరేవుల ప్రాంతాలకు దాదాపు 24 గంటలపాటు నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోనుంది. భోజగుట్ట రిజర్వాయర్, బంజారా, ఎర్రగడ్డ, కేపీహెచ్‌బీ, హైదర్‌నగర్, తెల్లాపూర్, ఓ అండ్ ఎం డివిజన్-8లోని బల్క్ కనెక్షన్లకు పాక్షికంగా నీటి సరఫరాలో అంతరాయం తలెత్తనుంది.

# రెండు ఎమ్మెల్సీ స్థానాలకు 12న ఎన్నికలు

అమరావతి,తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎన్నికలకు మంగళవారం కూటమి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ తరుపున, మాజీ మంత్రి రామచంద్రయ్య జనసేన తరుపున హరిప్రసాద్ నామినేషన్లు వేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న సి. రామచంద్రయ్య, షేక్ మహ్మద్ ఇక్బాల్ వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. వీరిలో ఇక్బాల్ ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా చేయగా రామచంద్రయ్యపై అనర్హత వేటు పడింది. దీంతో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఈనెల 12న ఉప ఎన్నిక జరుగనుంది. జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు రాజకీయ కార్యదర్శిగా ఉన్న పి. హరిప్రసాద్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. శాసనసభలో ఎన్డీయే కూటమికి ఉన్న సంఖ్యాబలం చూస్తే ఎమ్మెల్సీలగా వారిద్దరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం లాంఛనమేనని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి.

# ములుగు జిల్లా పేరు మార్పునకు కసరత్తు

**- నేడు ప్రజాభిప్రాయ సేకరణకు రంగం సిద్ధం**
**- సమ్మక్కసారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం**
**- మంత్రి సీతక్క చొరవతో మార్చేందుకు యత్నం**

ములుగు,జూలై2తెలంగాణ ముచ్చట్లు : ములు జిల్లా పేరు మార్పుకు కసరత్తు మొదలైంది. ఆ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అభ్యంతరాల స్వీకరణకు బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నారు.తాజాగా ములుగు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క ఒక అడుగు ముందుకు వేశారు. ములుగును సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మార్చే పక్రియకు శ్రీకారం చుట్టారు. మంత్రి చొరవ ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ దినకర్ పేరు మార్పుకు చర్యలు మొదలు పెట్టారు. సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 3వ తేదీ బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే గ్రామ సభలలో వారి అభ్యంతరాలు, సూచనలు తెలియపర్చవచ్చని సూచించారు. హిందీ, ఇంగ్లీష్ తెలుగు మూడు భాషలలో వారి అభ్యంతరాలు తెలియపరచాలి సూచించారు. జిల్లాల విభజన సమయం లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అనేక పోరాటాల ఫలితంగా ములుగు జిల్లా ఏర్పడింది. 9 మండలాలతో కూడిన ఈ అడవుల జిల్లా ఓ చారిత్రక జిల్లాగా ఏర్పడింది. ఆరంభం నుండి ఈ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఏర్పాటు చేయాలని అనేక వినతులు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. కానీ పేరు మార్పు ప్రతిపాదన ఆచరణకు నోచుకోలేదు. ఈ క్రమంలో బుధవారం గ్రామసభ అనంతరం ఈ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారు. గెజిట్‌లో ములుగుకు జిల్లా సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఆమోదముద్ర లభిస్తుంది. మేడారం సమ్మక్క సారక్క దేవతలు కొలువుదిరిన ఈ జిల్లాలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. పర్యాటక కేంద్రంగా కూడా విరాజిల్లుతుంది.యూనేస్కో గుర్తింపుపొందిన రామప్ప దేవాలయం కూడా ఈ జిల్లాలోనే ఉంది. సమ్మక్క సారక్క దేవతల పేరు చెప్పగానే ములుగు జిల్లా గుర్తుకొస్తుంది. కాబట్టి సమ్మక్క సారక్క ములుగుజిల్లాగాఈజిల్లా పేరునుమార్చాలని స్థానిక ప్రజలు అనేకమార్లు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక మంత్రి సీతక్క చొరవతో ఎట్టకేలకు ఆ కల నెరవేరబోతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రాహుల్ వ్యాఖ్యలపై దుమారం

**పలు అంశాలను తొలగిస్తూ స్పీకర్ ఆదేశం**

న్యూఢిల్లీ,జూలై2 :రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో సోమవారం చేసిన ప్రసంగం తీవ్ర దుమారానికి కారణమైంది. దీంతో స్పీకర్ ఆయన ప్రంగంలోని పలు వ్యాఖ్యలను తొలించాలని ఆదేశించారు. తన ప్రసంగంలో రాహుల్ కేందప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వివిధ మతాలకు సంబంధించిన అంశాలను ఆయన సభలో ప్రస్తావించారు. ముఖ్యంగా ప్రధాని మోదీని టా÷-గ్గ÷ట్ చేస్తూ.. కేందప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ ప్రసంగంపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మరోవైపు రాహుల్ వ్యాఖ్యలను దేశవ్యాప్తంగా బీజేపీ నేతలు ఖండించారు. హిందువులను అవమానించేలా రాహుల్ మాట్లాడారని ఆరోపించారు. తక్షణమే రాహుల్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే రాహుల్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను బీజేపీ సభ్యులు కోరారు. దీంతో రాహుల్‌పై లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా చర్యలు తీసుకున్నారు. రాహుల్ గాంధీ ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ పేర్కొంది. లోక్‌సభ స్పీకర్ ఆదేశాలతోనే రాహుల్ ప్రసంగంలో కొన్ని కామెంట్లు తొలగించామన్నారు. హిందూమతాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్లయతో పాటు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, మోదీ, అగ్నివీర్, నీట్ పరీక్షల్లో అక్రమాలపై రాహుల్ చేసిన కొన్ని వ్యాఖ్యలను తొలగిస్తున్నట్లు లోక్‌సభ సచివాలయం తెలిపింది. జై సంవిధాన్ అంటూ చర్చను ప్రారంభించిన రాహుల్



గాంధీ గంట 40 నిమిషాల పాటు లోక్‌సభలో ప్రసంగించారు. ప్రతిపక్ష నేత ప్రసంగంపై పదేపదే పలువురు కేంద్రమంత్రులు, బీజేపీ ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్ధధాని మోదీ కూడా రెండు సార్లు జోక్యం చేసుకుని రాహుల్ వ్యాఖ్యలను ఖండించారు. తాను ప్రసంగిస్తున్న వేళ రాహుల్ సభలో కొన్ని మతపరమైన ఫొటోలను రాహుల్ చూపించారు. దీనిపై అధికారపక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా సూచించారు. చివరకు బీజేపీ ఎంపీల ఫిర్యాదుతో స్పీకర్ రాహుల్ ప్రసంగంలో కొన్ని వ్యాఖ్యలు తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# ఎబివిపి సర్వీస్ కమిషన్ కార్యాలయం ముట్టడి

హైదరాబాద్,జూలై2 : టీజీపీఎస్సీ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నాయకులు నాంపల్లిలోని టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. గ్రూప్ 2, 3 పోస్టులు పెంచాలని డిమాండ్ చేశారు. టీచర్ పోస్టుల సంఖ్యను పెంచి మెగా డీఎస్సీ నిర్వహించాన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌కి 1:100 పిలువాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల సంఖ్య పెంచే వరకు ఉద్యమిస్తామని ఏబీవీపీ కార్యదర్శి ఝాన్సీ స్పష్టం చేశారు. ఉద్యోగాలు భర్తీ చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రూప్-2, 3తోపాటు ఉపాధ్యాయ పోస్టులు చాలావరకు ఖాళీగా ఉన్నాయని చెప్పారు.ఏబీవీపీ ముట్టడి నేపథ్యంలో టీజీపీఎస్సీ కార్యాలయం వద్ద పెద్దఎత్తున పోలీసులు మోహరించారు. రోడ్డుపై బైఠాయించిన విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈక్రమంలో పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. ఒక్కొక్కరిగా అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. టీఎస్పీఎస్సీ కార్యాలయాన్ని ఏబీవీపీ విద్యార్థులు ముట్టడికి యత్నించడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మంగళవారం టీఎస్పీఎస్సీ కార్యాలయానికి ముట్టడించేందుకు ఏబీవీపీ యత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకు వచ్చిన వారిని పోలీసులు ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తోంది. అలాగే గ్రూప్ 2 పోస్టులు పెంచి నోటిఫికేషన్లు ఇవ్వాలని విద్యార్థులు పట్టుబడుతున్నారు. తక్షణమే మెగా డీఎస్సీ విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు. ఉపాధ్యాయ ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏబీవీపీ ముట్టడి నేపథ్యంలో టీఎస్పీఎస్సీ కార్యాలయానికి పోలీసులు భారీగా చేరుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న వారిని ఖాకీలు అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై ఏబీవీపీ విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో గత తొమ్మిదిరోజులుగా గాంధీ దవాఖానలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతీలాల్‌నాయక్ దీక్ష విరమించారు.నిరుద్యోగుల డిమాండ్ల కోసం గత తొమ్మిది రోజులుగా దీక్ష చేస్తున్నానని మోతీలాల్ నాయక్ చెప్పారు. కేసీఆర్ 9 రోజులు దీక్ష చేస్తే రాష్ట్రం వచ్చింది కానీ.. తాను దీక్ష చేస్తే ఒక్క ఉద్యోగం కూడా పెరుగలేద న్నారు. ఇతవరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఇన్నిరోజులు అన్నపానియాలు లేకుండా ఆమరణ దీక్ష చేశా. తన ఆరోగ్యం సరిగ్గా లేదని, క్రియాటిన్ లెవల్స్ పెరిగి కిడ్నీ, లివర్లు పాడయ్యే పరిస్థితికి వచ్చింది. తెలంగాణ వచ్చిన తర్వాత నీళ్లు, కరెంటు వచ్చినయ్. 25 నుంచి 35 ఏండ్ల వయస్సు యువత ఉద్యోగాల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. కొత్త ప్రభుత్వం రాగానే తమ డిమాండ్లు పరిష్కరిస్తామని చెప్పారు. కానీ ఆ దిశగా అడుగులు మాత్రం పడలే. ఈ ప్రభుత్వానికి రాజకీయాలపై ఉన్న దృష్టి విద్యార్థులు, నిరుద్యోగులపై లేదు. ఉస్మానియా యూనివర్సిటీలో దీక్ష చేస్తానంటే సర్కారు ఒప్పుకోలేదు. మనుషులు చచ్చిపోయినా పట్టించుకోకపోవడం ప్రజాపాలనా?. నా ఫోన్ లాక్కుని ఎవరితోనూ మాట్లాడనీయడం లేదు. డీఎస్సీ రద్దు చేసి.. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేయాలి. రేపటి నుంచి మా సత్తా ఏంటో చూపిస్తాం. 50 వేల ఉద్యోగాలు ఇచ్చే వరకు ఉద్యమాన్ని తీవ్రం చేస్తాం. ప్రభుత్వం జీవోలను విడుదల చేసే వరకు ఉద్యమిస్తామని చెప్పారు.

# ఇది నడిచే ప్రభుత్వం కాదు..పడిపోయే ప్రభుత్వం

**- 400 సీట్లు అన్నారు..ఫెయిల్ అయ్యారు**
**- న్యాయంగా అయితే మేమే విజయం సాధించాం**
**- ఇవిఎంలను నమ్మే పరిస్థితి లేదన్న అఖిలేశ యాదవ్**



న్యూఢిల్లీ,జూలై2 :పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరుగుతోన్న చర్చలో విపక్ష నేతలు మోదీ సర్కార్‌పై విరుచుకుపడుతున్నారు. తాజాగా ఎస్పీ అధినేత, ఎంపీ అఖిలేశ్ యాదవ్ పేపర్ లీక్, ఈవీఎంలు, అయోధ్య ఎన్నికల ఫలితాలు, ఉత్తర్‌ప్రదేశ్‌లో అవినీతి గురించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో 400 సీట్లు అంటూ వారు ప్రచారం చేశారు. కానీ ప్రజలు మాకు నైతిక విజయం కట్టబెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం ఎక్కువకాలం ఉండదని అంతా చెప్తున్నారు. వ్యక్తిగత లక్ష్యాల ఆధారంగా దేశాన్ని నడిపించలేరు' అని భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరుగుతోన్న అవినీతి గురించి మాట్లాడుతూ.. అభివృద్ధి పేరిట దోపిడీ జరుగుతోందన్నారు. ఒకప్పుడు తాము నిర్మించిన రోడ్లపై విమానాలు దిగాయని, కానీ ఇప్పుడు ప్రధాన నగరంలో పడవలు తిరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇదేం స్మార్ట్ సిటీనో అంటూ ప్రభుత్వ పథకాలపై విమర్శలు గుప్పించారు. నీట్ అవకతవకలపై మాట్లాడుతూ.. అసలు పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి? యువతకు ఉద్యోగాలు ఇవ్వొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు ఒడిగడుతోందని మండిపడ్డారు. ఈవీఎంలపై నాకు ఎప్పుడూ నమ్మకం లేదు. మాకు 80కి80 సీట్లు వచ్చినా ఆ నమ్మకం కుదరదు. ఈవీఎంల సమస్య ఇంకా అలాగే ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. అయోధ్యలో భాజపా ఓటమి.. పరిణితి సాధించిన ఓటరు విజయమని వ్యాఖ్యానించారు. కులగణనకు మేం అనుకూలం. అలాగే అగ్నివీర్ స్కీమ్‌ను మేం ఎప్పటికీ అంగీకరించం. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. దానిని రద్దు చేస్తాం. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించలేదు. ఉద్యానవన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలనికేంద్రాన్నిడిమాండ్‌చేశారు.అయోధ్యలో అసత్యంపై సత్యం గెలిచిందన్నారులోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమిదే నైతిక విజయమన్నారు. బీజేపీ నాలుగు వందల సీట్లు ఫెయిల్ అయ్యాయి. ఎన్డీఏ నడిచే సర్కార్ కాదు పడిపోయే సర్కార్ అని విమర్శించారు.గంగానదిని శుభ్రం చేయనందుకే యూపీ ప్రజలు తగిన బుద్ధి బీజేపీకి చెప్పారన్నారు. యూపీలోని నగరాలన్నీ వర్షాలకు చెరువులయ్యాయని చెప్పారు. రామమందిరంపై రాజకీయాలు చేసి బీజేపీ ఓడిపోయిందని తెలిపారు. దేశంలో పంటలకు మద్దతు ధర దక్కడం లేదని రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇవ్వదల్చుకోలేదని అందుకే పేపర్ లీకులు చేస్తూ కాలం గడుపుతున్నారని చెప్పారు. యూపీలోని 80 సీట్ల ఈవీఎంలపై తనకు నమ్మకం లేదని అఖిలేష్ యాదవ్ అన్నారు.

# లోక్‌సభలో రాహుల్ వ్యాఖ్యలు దారుణం

**- కోట్లాదిమంది హిందువులకు అవమానం**
**- దేశానికి రాహుల్ క్షమాపణలు చెప్పితీరాలి**
**- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్**




న్యూఢిల్లీ, జూలై 2తెలంగాణ ముచ్చట్లు : లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు పెద్ద దుమారవే రేపాయి. ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు.. రాహుల్ గాంధీ వెంటనే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మరో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వానికి జవాబుదారీగా, ప్రజల గొంతుకుగా ఉండే ప్రతిపక్ష నేత.. ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు..నాడు వాజ్‌పేయి, అద్వానీ, సుష్మా స్వరాజ్ లాంటి దిగ్గజాలు ఈ ప్రతిపక్ష నేత పాత్రను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తే.. నేడు అందుకు విరుద్ధంగా రాహుల్ గాంధీ వ్యవహరించారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ తన తొలి ప్రసంగంలో బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. లోక్‌సభ వేదికగా రాహుల్ గాంధీ హిందువులపై విద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేసి.. ఆయనకు హిందూ సమాజంపై ఉన్న వ్యతిరేకతను మరోసారి తన వ్యాఖ్యల్లో రుజువు చేసుకున్నారన్నారు. ప్రధాని మోదీతో పాటు బీజేపీ పార్టీపై ఉన్న ద్వేషాన్ని రాహుల్ గాంధీ మరోమారు చూపించారన్నారు. హిందువులను అవమానించడం ఇండియా కూటమికి ఇదేం కొత్తకాదని.. గతంలోనూ కాంగ్రెస్, ఆ పార్టీలోని కూటమి సభ్యులు పలుసార్లు హిందూ సమాజంతో పాటు సనాతన ధర్మాన్ని సైతం అవమానించారని కిషన్ రెడ్డి చెప్పారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హిందువులను శిక్షించే విధంగా మత హింస బిల్లును రూపొందించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని గుర్తు చేశారు. కాగా, లోక్‌సభలో హిందువులపై ద్వేషపూరిత ప్రసంగం చేసిన రాహుల్ గాంధీ.. మొత్తం హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు .

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU తెలుగు దిన పత్రిక TELTEL12273


# పోతేపల్లిలో డ్రైనేజీ సమస్య పరిశీలించిన కలెక్టర్





మచిలీపట్నం,తెలంగాణ ముచ్చట్లు :పోతేపల్లెలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రైల్వే ఉన్నతాధికారులతో చర్చిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. జిల్లా కలెక్టర్ మంగళవారం బందరు మండలం పోతేపల్లి గ్రామం సందర్శించి డ్రైనేజీ సమస్యపై రైల్వే ట్రాక్ వద్ద ఆర్డీవో, డ్రైనేజీ, రైల్వే, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలన జరిపారు. రైల్వే శాఖ బందరు గుడివాడ డబుల్ లైన్ ట్రాక్ నిర్మాణంతో గతంలో పాత ట్రాక్ ప్రక్కగా రైల్వే భూమి గుండా వెళ్లే డ్రైన్ పూడిపోవడంతో వర్షాలకు డ్రైన్ ఎదురు తన్ని పొలాలు మునగటం, ఊళ్లో రోడ్లు మునగడం జరుగుతోందని మాజీ సర్పంచ్ కాటం మధు, గ్రామస్తులు కలెక్టర్కు తెలిపారు. రైల్వే ట్రాక్ రెండువైపులా డ్రైన్ ని పరిశీలించిన కలెక్టర్ ఆర్డీవో, స్థానిక రైల్వే అధికారితో చర్చించారు. డౌన్ స్ట్రీమ్ రైల్వే ట్రాక్ ప్రక్కన డ్రైనేజీ తవ్వితే ట్రాక్ కుంగుబాటుకు గురయ్యే అవకాశం ఉందని రైల్వే అధికారి తెలుపగా, రైల్వే ట్రాక్ల భద్రత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, వారం రోజుల్లో వారు కూడా పరిశీలించే విధంగా చూడాలని, డ్రైనేజీ సమస్యకు పరిష్కారం కనుగొనాలని కలెక్టర్ నిర్ణయించారు. బందర్ ఆర్డీవో ఎం వాణి, డ్రైనేజీ శాఖ డీఈ బి. కిరణ్, రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (పర్మినెంట్ వే) ఆర్. వెంకటేశ్వర్లు, తాసిల్దారు వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఉన్న కోర్ట్ కేసులను పరిష్కరించేందుకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





అనంతపురం, జులై 2 : పెండింగ్ ఉన్న కోర్ట్ కేసులను త్వరితగతిన పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళ వారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో రెవెన్యూ లీగల్ మేటర్స్ పై ఆర్డీవోలు, తహసిల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోర్టు కేసులను రోజుకు ఒకటి చొప్పున వెంటనే క్లియర్ చేయాలని, కంటెంప్ట్ కోసం కేసులను కూడా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. డివిజన్ వారిగా కోర్టు కేసుల పెండింగ్ ను జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కోర్టు కేసులను ప్రొసీజర్ ప్రకారం పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్డీవోలు, తహసిల్దార్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీవోలు, జి.వెంకటేష్ వి.శ్రీనివాసులురెడ్డి, రాణి సుస్మిత, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను ప్రోత్సహించేలా మంచి ఆశయాలతో దాతలు చేస్తున్న కార్యక్రమాలు ఎనలేనివి -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము












గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : చెన్నై హైకోర్టు జస్టిస్ బట్టు దేవానందంతో కలిసి బట్టు వెంకటరత్నం చారిటబుల్ ట్రస్ట్ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. గుడివాడ ఐఎంఎ హాల్లో బట్టు వెంకటరత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన బట్టు మనోరంజితం మెమోరియల్ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. చెన్నై హైకోర్టు జస్టిస్ బట్టు దేవానంద్ తో కలిసి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు మరియు ప్రోత్సాహకాలు ఎమ్మెల్యే రాము అందజేసారు.జస్టిస్ బట్టు దేవానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి తాను ఈ స్థాయికి చేరానని,క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించాలని ప్రతి ఏటా పురస్కారాలు అందిస్తున్నామన్నారు.పతి ఒక్కరి భవిష్యత్తుకు విద్యార్థి దశ ఎంతో కీలకమైనది.ప్రతి ఒక్కరూ లక్ష్యాలు నిర్దేశించుకుని దేశ ప్రగతిలో భాగస్వామ్యులు కావాలన్నారు.ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఉన్నత విలువలతోనే జస్టిస్ బట్టు దేవానంద్ ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని,ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేలా పురస్కారాలు అందించడం చాలా మంచి ఆలోచనన్నారు. దేవానందు లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించాలని, దేవానంద్ స్ఫూర్తితో విద్య అభివృద్ధికి తప్పకుండా కృషి చేస్తానన్నారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గుడివాడ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని, రాబోవు ఐదేళ్ల కాలంలో గుడివాడ నియోజకవర్గం పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయి మౌలిక వసతులను కల్పించేలా అభివృద్ధి చేస్తామని,గుడివాడలోని గర్ల్స్ హైస్కూల్ ను మోడల్ స్కూల్ గా అభివృద్ధి పరుస్తామన్నారు.ప్రతి ఒక్కరి జీవితానికి విద్యార్థి దశ పునాది ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో కష్టపడి చదవాలన్నారు.కార్యక్రమంలో భాగంగా పలువురు అధ్యాపకులు, సమ్మె క్య రామును ట్రస్ట్ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా బిజెపి అధ్యక్షుడు గుత్తికొండ రాజాబాబు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ డిఎస్పి శ్రీకాంత్, గుడివాడ పట్టణంలోని పలు పురపాలక సంఘ పాఠశాలల విద్యార్థులు, అధ్యాపకులు, బట్టు వెంకటరత్నం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు ప్రమాద ఘటన కలచివేసింది

## - కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

కావలి, తెలంగాణ ముచ్చట్లు : చిన్నారులు వెళ్లే స్కూల్ బస్సు ప్రమాదానికి గురై చిన్నారులు గాయపడి, క్లీనర్ మృతి చెందిన సంఘటన మనసును కలచివేసిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) గారు తెలిపారు. జాతీయ రహదారి పై ఆర్.ఎస్.ఆర్ స్కూల్ బస్సును టోల్ గేట్ సమీపంలో లారీ ఢీకొట్టిన ప్రమాదంలో గాయపడి వివిధ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్న చిన్నారులను మంగళవారం ఆయన పరామర్శించారు. ప్రమాద సంఘటనను చిన్నారులు ఎమ్మెల్యేకు వివరించారు. గాయల పాలైన చిన్నారులను ఎమ్మెల్యే ఓదార్చారు. డాక్టర్లను అడిగి పిల్లల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ప్రమాదంలో మరణించిన బస్సు క్లినర్ దేవరాల చిన కొండయ్య మృత దేహాన్ని ఏరియా వైద్యశాల వద్ద పరిశీలించారు. ఆ కుటుంబానికి రూ. 50 వేలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ జాతీయ రహదారి అధికారుల అలసత్వం, స్కూల్ యాజమాన్యం అనాలోచిత చర్యల వలన ప్రమాదం జరిగిందన్నారు. స్కూల్ యాజమాన్యం జాతీయ రహదారి పై డివైడర్ ను పగులగొట్టి దారిని ఏర్పాటు చేసుకోవడం వలన ఈ ప్రమాదం జరిగిందన్నారు. స్కూల్ గుత్తాదిపత్యంలో భాగంగా ఈ ప్రమాదం సంబవించినది అన్నారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న దారులను జాతీయ రహదారి అధికారులు మూసివేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. స్కూల్ యాజమాన్యం ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో వీ. కే. శీనా నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, తహసీల్దార్ నాగేష్, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## గోళ్ళ మురళి ఆధ్వర్యంలో

# ఘనంగా బీద జన్మదిన వేడుకలు




కావలి, జులై 2 : బీ యం ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత, పేద బలహీన వర్గాల, ప్రేమపాత్రులు, గౌరవ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు జన్మదిన వేడుకలు .. బీ యం ఆర్ విరాభిమాని ప్రేమాభిమాని గోళ్ళ మురళి ఆధ్వర్యంలో..... కావలి మండలం మన్నంగి దిన్నె గిరిజన కాలనీలో.... పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి..ఈ సందర్భంగా ...గిరిజనకాలనీలో 300మంది సమక్షంలో ముందుగా కేక్ కట్ చేసి, భాణ సంచా పేల్చి కరతాళ ధ్వనుల మధ్య శుభాకాంక్షలు, శుభాభినందనలు తెలియ చేయడం జరిగింది, ముఖ్య అతిధులు మాజీ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం మునిసిపల్ మాజీ చైర్మన్, నగళ్ళ శ్రీనివాస్ కిరణ్, మాట్లాడుచు, బీయం ఆర్ ఎంతోమంది నిరుద్యోగులకు వివిధ విభాగాల్లో ఉద్యోగాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని, చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, ముఖ్యం గ, పేద, బడుగు, బలహీన వర్గాల, వారికి ఎన్నో ఉచిత వైద్య శిబిరములు నిర్వహించి,ఉచిత కంటి ఆపరేషన్లు చేయించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని, ఈ రోజు గిరిజన కాలనీలో బీద జన్మదినము జరుపుకోవడం, చాలా సంతోషంగా ఉన్నదని,దాదాపు మూడు వందలమందికి, కేక్ మరియు అన్నదానం, నిర్వహించడం జరిగిందిఅని అన్నారు మస్తాన్ రావు ఆయురారోగ్యాలతో, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, మరెన్నో పుట్టినరోజులు ఆనందం గ జరుపుకోవాలని, కోరుకుంటున్నాము..అని అన్నారు .ఈ కార్యక్రమం లో.... ఖలీల్, మాజీ సర్పంచ్ లు మధు, శ్రీనివాసులు, రామ్ బాబు,శ్రీనివాసులు, ఆఫీస్ సుబ్బంది,ప్రసాద్,సుధాకర్, బాష,బీద ప్రేమాభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# లోక్ సభ సమావేశాలు నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ,జూలై2 : లోక్ సభ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. జూన్ 24వ తేదీన సమావేశాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. జూన్ 24, 25వ తేదీల్లో కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. 26వ తేదీన 18వ లోక్ సభ స్పీకర్గా ఓం బిర్లా తిరిగి ఎన్నిక అయ్యారు. 27వ తేదీన లోక్ సభ, రాజ్యసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. 28వ తేదీను ఉభయ సభల సాధారణ కార్యకలాపాలు జరిగాయి. జూలై 1, 2వ తేదీల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో చర్చ జరిగింది. మంగళవారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ సభ తీర్మానం చేసింది.ఆ వెంటనే సభను స్పీకర్ ఓం బిర్లా నిరవధికంగా వాయిదా వేశారు.షెడ్యూల్ ప్రకారం బుధవారంతో సభా సమావేశాలు ముగియాల్సి ఉంది.

# జర్నలిస్టులకు టోల్ మినహాయింపు ఇవ్వాలి

న్యూఢిల్లీ, జులై 2 : ప్రభుత్వం గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికీ టోల్ ఛార్జీ నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర హైవే, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అభ్యర్థించారు. మంగళవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు టోల్ ఫీజు మినహాయింపు అమలు జరిగితే సమాజ శ్రేయస్సు కోసం మరింత నిబద్ధతతో పనిచేసేందుకు ఇది ఎంతగానో సహాయ పడుతుందన్నారు.

# సినిమా న్యూస్



# కల్కి 2898ఏడీ 625 నాట్ అవుట్



టాలీవుడ్ మోస్ట్ హ్యాపెనింగ్ మూవీ కల్కి 2898ఏడీ వరల్డ్ వైడ్ గా భారీ స్థాయిలో కలెక్షన్స్ ని అందుకుంటూ అప్రతిహతంగా దూసుకుపోతోంది. ప్రస్తుతం కల్కికి పోటీగా ఇండియన్ బాక్సాఫీస్ నుంచి ఎలాంటి సినిమాలు లేవు. మెజారిటీ థియేటర్స్ లో కల్కి మూవీనే ఆడుతోంది. సినిమాకి రిలీజ్ అయిన అన్ని భాషలలో పాజిటివ్ రివ్యూలు రావడంతో ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. వీకెండ్ తో పోల్చుకుంటే ఐదో రోజైన సోమవారం కల్కి 2898ఏడీ కలెక్షన్స్ కొంతమేరకు తగ్గాయి. అయిన కూడా వరల్డ్ వైడ్ గా 70 కోట్ల గ్రాస్ వసూళ్లు చేసింది. తెలుగు భాషలలో డీసెంట్ కలెక్షన్స్ ని ఈ చిత్రం రాబడుతోంది. నార్త్ ఇండియాలో ఐదో రోజు 20 కోట్ల గ్రాస్ వసూళు చేసింది. దీంతో హిందీ వెర్షన్ వసూళ్లు 135 కోట్లకి చేరింది. ఇక ఓవరాల్ గా చూసుకుంటే 625 కోట్ల గ్రాస్ కల్కి 2898ఏడీ ఐదు రోజుల్లో అందుకుంది. ఇదే జోరు కొనసాగితే వారం పది రోజుల్లో కల్కి మూవీ 1000 కోట్ల గ్రాస్ ని టచ్ చేస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సోమవారం నైట్ షోలకి కాస్తా ఆక్యుపెన్సీ తగ్గిందంట. 3డీ వెర్షన్ కి నైట్ షోలకి తెలుగు రాష్ట్రాలలో 55.43% థియేటర్స్ లో ఆక్యుపెన్సీ నమోదైంది. హిందీలో 47.28%, కోలీవుడ్ లో 28.14% థియేటర్స్ ఆక్యుపెన్సీ అయ్యిందంట. దీనిని అయితే 2డీ వెర్షన్ కి మాత్రం మంచి ఆదరణ లభిస్తుందంట. ఇక ఓవర్సీస్ మార్కెట్ లో చూసుకుంటే ఐదు రోజుల్లో 12 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ ని కల్కి 2898ఏడీ సాధించింది. ఇండియన్ కరెన్సీ ప్రకారం 100 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ ని నార్త్ అమెరికాలో కల్కి వసూళ్లు చేసింది. ఓవరాల్ గా చూసుకుంటే ఐదు రోజుల్లో వరల్డ్ వైడ్ గా 625o కోట్ల వసూళ్లతో సలార్ కలెక్షన్స్ ని బీట్ చేసే దిశగా కల్కి అడుగులేస్తోంది. తెలుగు రాష్ట్రాలలో టికెట్ ధరలు తగ్గిస్తే కలెక్షన్స్ మళ్ళీ పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంటున్నారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ స్టార్ ఇమేజ్, అశ్వద్ధామగా అమితాబ్ బచ్చన్, సుప్రీమ్ యాస్కిన్ గా కమల్ హాసన్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్నారు. కల్కి 2898ఏడీ పార్ట్ 1 కి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ తో పార్ట్ 2 మీద విపరీతమైన హైప్ క్రియేట్ అయ్యింది. ఈ మూవీ వచ్చే 2025 ఆఖరులో లేదంటే 2026లో రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. మరి ఎంత వరకు సాధ్యం అవుతుందనేది చూడాలి.


# బ్రేక్ ఇచ్చినా సూపర్ స్టార్స్ వదలడం లేదు!



సమంత సినిమా ఇండస్ట్రీలో 'ఏమాయ చేశావే' తో అడుగు పెట్టి 14 ఏళ్లు దాటింది. ఇప్పటికి కూడా స్టార్ ఆఫ్ ది ఇండస్ట్రీగానే సమంత కొనసాగుతుంది అనడంలో సందేహం లేదు. సాధారణంగా ఎవరైనా హీరో లేదా ఇతర నటులు కొన్నాళ్లు గ్యాప్ తీసుకుంటే ఫిల్మ్ మేకర్స్ వారిని మరచి పోయే అవకాశం ఉంది. సమంత మయోసైటిస్ కారణంగా ఏకంగా ఏడాదికి పైగా బ్రేక్ తీసుకుంది. సినిమాలు చేయకుండా పూర్తిగా రెస్ట్ మూడ్ లో ఉన్న సమంత ఇటీవలే షూటింగ్స్ కి తిరిగి హాజరు అవుతోంది. ఇప్పటికే ఒక సినిమాను అధికారికంగా ప్రకటించిన సమంత తాజాగా సూపర్ స్టార్ విజయ్ మూవీ లో నటించేందుకు ఎంపిక అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. తమిళ్ సూపర్ స్టార్ విజయ్ తో గతంలోనే సమంత నటించిన విషయం తెల్సిందే. ఇప్పుడు విజయ్ 69 సినిమాలో కూడా నటించబోతుంది. ప్రస్తుతం వెంకట్ ప్రభు దర్శకత్వంలో రూపొందుతున్న ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ గోట్ పూర్తి అయిన వెంటనే హెచ్ వినోద్ దర్శకత్వంలో విజయ్ మూవీ చేయబోతున్నాడు. విజయ్ రాజకీయ ప్రకటన చేసిన నేపథ్యంలో హెచ్ వినోద్ సినిమా చివరి సినిమా అయ్యే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే విజయ్ చివరి సినిమాలో నటించిన అరుదైన ఘనత సమంత దక్కించుకునే అవకాశాలు ఉన్నాయంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. సమంత ఏడాది బ్రేక్ తీసుకున్నా కూడా ఏమాత్రం జోరు తగ్గలేదు. ఆమె ఓకే అనాలే కానీ ఏకంగా ఆమె కిట్టీ లో అర డజను సినిమాలు నిండే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కానీ ఆమె మాత్రం చాలా ఆచితూచి అడుగులు వేస్తుంది. సూపర్ స్టార్ సినిమాలతో పాటు, మంచి కథలను ఎంపిక చేసుకుని మరీ సినిమాలు చేస్తుంది. హీరోయిన్ గా సమంత ఇప్పటికే ఎన్నో రకాల పాత్రలు చేసి ఆకట్టుకుంది. రెగ్యులర్ కమర్షియల్ హీరోయిన్ పాత్రలతో పాటు విభిన్నమైన ఓ బేబీ, యశోద వంటి సినిమాలు చేసింది. ఇప్పుడు మరోసారి తమిళ్ సూపర్ స్టార్ కి జోడీగా నటించే అవకాశాన్ని దక్కించుకుంది.

# లాక్మే వీక్‌లో నటవారసురాళ్లు దుమ్ము దుమారం





మాల్దీవుల వెకేషన్ ల నుంచి గోవా పార్టీల వరకూ ప్రతిసారీ సారా అలీఖాన్- జాన్వీ కపూర్ వేడెక్కించే బికినీలతో మతులు చెడగొట్టిన వైనం మర్చిపోలేరు యూత్. జిమ్ యోగా సెషన్స్ లో టైట్ ఫిట్ దుస్తుల్లో టీజ్ చేయడం ఈ గుడ్ ఫ్రెండ్స్ కి అలవాటు. సోషల్ మీడియాల్లో నిరంతర ఫెస్టివల్ గురించి నెటిజనుల్లో చర్చ సాగుతూనే ఉంది. అయితే తన గ్లామరస్ ఇమేజ్ కి భిన్నంగా సారా అలీఖాన్ ఒక ట్రెడిషనల్ లెహంగాలో కనిపించింది. అయితే ఈ అందమైన డిజైనర్ డ్రెస్ లో సారా అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. ఎరుపురంగు లెహంగా చోళీలో సారా అందం చూడటానికి రెండు కళ్లు చాలవు. రెడ్ హాట్ లుక్ లో సారా కెమెరాలకు డ్యాషింగ్ గా ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. యంగ్ గాళ్ సారా బాలీవుడ్ స్టార్ కిడ్స్ లో ఎప్పటికీ స్టన్నర్ అని ప్రూవ్ అవుతోంది. అదే సమయంలో జాన్వీ కపూర్ ట్రెడిషనల్ లుక్ కూడా అంతే కట్టి పడేసింది. జాన్వీ డార్క్ థీమ్డ్ డ్రెస్సింగ్ సెన్స్ ఎంతో ఆకర్షణీయంగా కనిపించింది. ఇక లాక్మే ఫ్యాషన్ వీక్ లో జాన్వీ- సారా దుమ్ము దులిపేసారు.

# కల్కి 2898ఏడీ 625 నాట్ అవుట్



టాలీవుడ్ మోస్ట్ హ్యాపెనింగ్ మూవీ కల్కి 2898ఏడీ వరల్డ్ వైడ్ గా భారీ స్థాయిలో కలెక్షన్స్ ని అందుకుంటూ అప్రతిహతంగా దూసుకుపోతోంది. ప్రస్తుతం కల్కికి పోటీగా ఇండియన్ బాక్సాఫీస్ నుంచి ఎలాంటి సినిమాలు లేవు. మెజారిటీ థియేటర్స్ లో కల్కి మూవీనే ఆడుతోంది. సినిమాకి రిలీజ్ అయిన అన్ని భాషలలో పాజిటివ్ రివ్యూలు రావడంతో ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. వీకెండ్ తో పోల్చుకుంటే ఐదో రోజైన సోమవారం కల్కి 2898ఏడీ కలెక్షన్స్ కొంతమేరకు తగ్గాయి. అయిన కూడా వరల్డ్ వైడ్ గా 70 కోట్ల గ్రాస్ వసూళ్లు చేసింది. తెలుగు భాషలలో డీసెంట్ కలెక్షన్స్ ని ఈ చిత్రం రాబడుతోంది. నార్త్ ఇండియాలో ఐదో రోజు 20 కోట్ల గ్రాస్ వసూళు చేసింది. దీంతో హిందీ వెర్షన్ వసూళ్లు 135 కోట్లకి చేరింది. ఇక ఓవరాల్ గా చూసుకుంటే 625 కోట్ల గ్రాస్ కల్కి 2898ఏడీ ఐదు రోజుల్లో అందుకుంది. ఇదే జోరు కొనసాగితే వారం పది రోజుల్లో కల్కి మూవీ 1000 కోట్ల గ్రాస్ ని టచ్ చేస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సోమవారం నైట్ షోలకి కాస్తా ఆక్యుపెన్సీ తగ్గిందంట. 3డీ వెర్షన్ కి నైట్ షోలకి తెలుగు రాష్ట్రాలలో 55.43% థియేటర్స్ లో ఆక్యుపెన్సీ నమోదైంది. హిందీలో 47.28%, కోలీవుడ్ లో 28.14% థియేటర్స్ ఆక్యుపెన్సీ అయ్యిందంట. దీనిని అయితే 2డీ వెర్షన్ కి మాత్రం మంచి ఆదరణ లభిస్తుందంట. ఇక ఓవర్సీస్ మార్కెట్ లో చూసుకుంటే ఐదు రోజుల్లో 12 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ ని కల్కి 2898ఏడీ సాధించింది. ఇండియన్ కరెన్సీ ప్రకారం 100 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ ని నార్త్ అమెరికాలో కల్కి వసూళ్లు చేసింది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com